

సమావేశంలో మాట్లాడుతున్న డి.వైద్యనాథ్

వ్యవసాయ అధికారుల సంఘం కార్యవర్గం

రాంనగర్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడిగా డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా జి.కృపాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా జి.కృపాకర్‌రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం అసోసియేట్ అధ్యక్షుడిగా కాంతారావు, ఉపాధ్యక్షుడిగా శైలజరెడ్డి, వీణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా నాగమ్మ, సుధాకర్‌రావు, ప్రచార కార్యదర్శిగా మానసా, కోశాధికారిగా రవీందర్, కల్చరల్ సెక్రటరీగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికలకు అధికారులుగా ఆనంద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రరావు, రామకృష్ణకల్యాణ్, చంద్రశేఖర్ వ్యవహరించారు.

మోదీ సారథ్యంలోనే దేశాభివృద్ధి



మన్‌కీ బాత్ తిలకిస్తున్న బీజేపీ నాయకులు

బర్కత్‌పుర, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): మోదీ సారథ్యంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని ఆర్థిక, సామాజిక రంగాల్లో భారత్ పూర్తి అభివృద్ధి వైపు పయణిస్తోందన్నారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఏ.సూర్యప్రకాష్‌సింగ్ కార్యాలయంలో ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఎన్.గౌతమ్‌రావుతో పాటు పలువురు బీజేపీ నేతలు తిలకించారు. నందకిషోర్‌యాదవ్, శ్యామ్‌రాజ్, కృష్ణకుమార్, ఎస్.ఎస్.రామ్, ఈశ్వరయ్య, శ్రీధర్‌లోకంటే, మహేష్, బల్వీర్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ పొందాలి



మెడల్స్ సాధించిన విద్యార్థులు

బర్కత్‌పుర, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగ్గా కరాటేలో శిక్షణ పొందాలని లీ అకాడమి వ్యవస్థాపకులు బొమ్మ యశ్వంత్ అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కరాటేలో విజేతలుగా నిలిచిన చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.



అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్‌తో హరినగర్‌వాసులు

హరినగర్ దక్షిణ భారతసేవా సమాజ్ అధ్యక్షుడిగా రమేష్

రాంనగర్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్ హరినగర్‌లో పేరొందిన దక్షిణ భారత్ సేవా సమాజ్ అధ్యక్షుడిగా బీవనపల్లి రమేష్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం హరినగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎన్నికలు నిర్వహించారు. రమేష్ విజయం సాధించినట్లు ఎన్నికల పరిశీలకులు కేశవపురం స్వామి, గజ్జెల రుషికేశ్వర్‌రావు, గడ్డం బాలకృష్ణ, నేరేళ్ల బాలయ్య, దార్ల రఘు తెలిపారు. ఈ అధ్యక్ష పదవి కాల పరిమితి మూడు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. రమేష్‌ను బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్, బీజేవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దురి శివాజి, నాయకులు ఆర్.జనార్ధన్‌తో పాటు బస్తీ నాయకులు తాండ్ర మురళి, అరుణ్ శుభాకాంక్షలు తెలిపారు.

'బీఎస్సీ నర్సింగ్‌కు నీట్ నిబంధన తొలగించాలి'

నల్లకుంట, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): బీఎస్సీ నర్సింగ్ కోర్సులలో మేనేజ్‌మెంట్ కేటగిరీకి నీట్ అర్హత నిబంధనను తొలగించాలని పలువురు నర్సింగ్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హైదర్‌గూడలో నర్సింగ్ విద్యార్థులు మంజు, భార్గవి, సింధుజ, సృజన, సరితలు విలేకరులతో మాట్లాడారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 3 వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని, అడ్మిషన్ నిబంధనలు సడలించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు కోరారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులలో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలో 3 వేల సీట్లను భర్తీ చేయలేదన్నారు. కన్వీనర్ కేటగిరిలో 500 సీట్లు, మేనేజ్‌మెంట్ కేటగిరీలో 2,500 సీట్లు ఖాళీగా ఉన్నాయని వారన్నారు. అయితే కాళోజీ నారాయణరావు హెల్త్ వర్సిటీ వారు వరంగల్ కన్వీనర్ కేటగిరీకి ఎంసెట్ క్వాలిఫైడ్ జీరో పర్సంట్ అర్హత కల్పిస్తూ మేనేజ్‌మెంట్ కేటగిరీకీ నీట్ తర్వాత నిబంధన ప్రవేశపెట్టిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం పెట్టిన నిబంధనలను సడలించాలని వారు విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్ తదితరులు

'అస్సాం సీఎంను బర్తరఫ్ చేయాలి'

కవాడిగూడ, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): చాతుర్వర్ణ ధర్మం ప్రకారం నాలుగో వర్ణం అయిన శూద్రులు బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్యులకు సేవలకులుగా ఉండాలని అదే సనాతన ధర్మమని అస్సాం సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని దళిత బహుజన జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఖండించారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. ఆయనను సీఎం వెంటనే భర్తరఫ్ చేయాలని భారత రాష్ట్రపతికి వడ్లమూరి కృష్ణస్వరూప్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మద్దేల ప్రవీణ్‌కుమార్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ డీబీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇటికాల గణేష్, పెండ్యాల చంద్రరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



శ్రీరామ అక్షంతల ఊరేగింపు నిర్వహిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సభ్యులు

అయోధ్య అక్షింతల ఊరేగింపు

గోల్నాక, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్ కాలనీలోని హనుమాన్ దేవాలయం నుంచి అయోధ్య శ్రీరామపూజిత అక్షంతల కళశాలను ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సభ్యులు ఊరేగింపు నిర్వహించారు. జైస్వాల్‌గార్డెన్, ఓల్డ్‌జైస్వాల్‌గార్డెన్, ఖాద్రీబాగ్, శంకర్‌నగర్ బస్తీలలో ఈ అక్షంతల కళశాల ఊరేగింపును నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సభ్యులు మూల రవీందర్‌గౌడ్, సూదగాని శ్రీధర్‌గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కర్రీరవీందర్, ప్రసన్నాంజనేయులు, వినోద్‌కుమార్, జి.వంశీకృష్ణ, ఎం.అరుణ్‌కుమార్, శ్రీనివాస్, శోభ, స్వప్నప్రియ, నాగిణి, అనిలల్‌చారి పాల్గొన్నారు.



అయోధ్య రామ మందిర కరసేవలో పాల్గొన్న ఎస్.రఘునందన్‌కు ఆదివారం శాలువా కప్పి మెమొంటో అందజేసి సన్మానిస్తున్న అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, డి.శ్రీనివాస్‌ముదిరాజ్, చిత్రంలో క్షీర సాగర్‌శివాజీ, కస్తూరి రంగన్, జి.వెంకటేష్. - కవాడిగూడ

జోరుగా.. హుషారుగా..



ముషీరాబాద్‌లో బేకరీల వద్ద సందడి

ముషీరాబాద్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముషీరాబాద్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కొనుగోలు చేశారు. దీంతో పలు బేకరీల వద్ద సందడి నెలకొంది. వైన్‌షాపులు సైతం మద్యం ప్రియులతో కిటకిటలాడాయి. చర్చిలలో తెల్లవారుజాము వరకు వాచ్‌నైట్ పేరిట సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుప్రభు భక్తి గీతాలను ఆలపిస్తూ పాస్టర్లు అందించే బైబిల్‌లోని దైవ సందేశాన్ని వింటూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. దేవాలయాలకు భక్తులు క్యూ కట్టారు.

● **రాంనగర్:** ముషీరాబాద్ క్రిస్టియన్ ఫెలోషిప్ సంఘం నాయకుడు తగరం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రాంనగర్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ చర్చిలో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ శ్యామ్ అబ్రహం, శ్యాంసన్, డి.అనిల్, కృపవరం, సంతోష్, అబిసలేం, పాస్టర్ చెన్నప్పరెడ్డి పాల్గొన్నారు.



సెయింట్ ఫ్రాన్సిస్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: నూతన సంవత్సర రాక సందర్భంగా చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయం లోపలికి భక్తులు వెళ్లడానికి సౌకర్యవంతంగా ఉండేందుకు సువర్ణపుష్పార్చన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు తెలిపారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లకుంట ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎర్రం శ్రీనివాస్ గుప్తా, బెజవాడ అంజన్నగుప్తా, ఉప్పల్ శీనుకుమార్‌గుప్తా, లింగప్రకాష్‌గుప్తా, కె.మధుసుదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి



బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ సోదరుడు కన్నె నర్సింహ యాదవ్ మృతిపట్ల కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం చప్పల్‌బజార్ ఇందిరానగర్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



కందూరి కృష్ణ ఫౌండేషన్, సేథ్ మాణిక్ లాల్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులు 400 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక వేత్త విభు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఫౌండేషన్ల అధ్యక్షుడు కందూరి కృష్ణ, మాణిక్‌లాల్ అగర్వాల్, కందూరికౌశిక్, గోవిందరావు, వరాలిణి, మౌనిక పాల్గొన్నారు. - రాంనగర్

డ్రైనేజీ పనుల పరిశీలన

రాంనగర్: ఆజామాబాద్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆదివారం రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి పరిశీలించారు. త్వరితగతిన ఈ పనులు పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందికి ఆయన సూచించారు.

వ్యక్తి మృతదేహం స్వాధీనం

బర్కత్‌పుర: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గుర్తు తెలియని వ్యక్తి(40) మృతదేహం యాకత్‌పుర- ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య ముళ్ల పొదల్లో లభ్యమైంది. మృతదేహం కుళ్లిపోయి ఉంది. పది రోజుల క్రితం చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కరసేవకులకు సన్మానం

కవాడిగూడ: అయోధ్య రామమందిరం కోసం మొదటి సారి జరిగిన కరసేవలో పాల్గొన్న వారిని అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్ తీర్థ దోమలగూడ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వారిని ఘనంగా సత్కరించారు. జనవరి 22వ తేదిన ప్రారంభమయ్యే రామ్‌లాలా విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతున్న నేపథ్యంలో కరసేవకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బౌదిక్ ప్రముఖ్ క్షీర సాగర్‌శివాజీ, కస్తూరి రంగన్, కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీలు హాజరయ్యారు. కరసేవకులు జి వెంకటేష్, టి రవీందర్, కె అంజేయులు, ఆంజనేయులు, రఘునందన్ సత్కరించారు.

ప్రైవేట్ వర్సిటీల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాంనగర్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షణీయమని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని ఆయన సీఎంకు సూచించారు. ప్రైవేట్ యూనివర్సిటీలలో బీసీలకూ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే ఉన్నత స్థాయి సమావేశాలలో విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను ఆహ్వానించి వారి సూచనలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రకటించే ముందు విద్యాశాఖలో ఉపాధ్యాయ ఖాళీలపై శ్వేత ప్రతం విడుదల చేసి క్లారిటీ ఇవ్వాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ 13 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానని అసెంబ్లీలో ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీల వెంకటేష్, అంజియాదవ్, అనంతయ్య, రాజేందర్, సురేష్, ఉదయ్, జయంతి, లింగయ్య యాదవ్, నిఖిల్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల ఐక్యత, పరస్పర సహకారం కోసం పద్మశాలి ఉద్యోగుల సంఘం పని చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. పద్మశాలి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఉద్యోగుల ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి ఉద్యోగులందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పద్మశాలి ఉద్యోగి ఉన్నదన్నారు. పద్మశాలి ఉద్యోగులందరూ ఒకరికొకరు సమన్వయ పరుచుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, సహాయ కార్యదర్శులు చింతకింది సుజాత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గుండు శ్రీనివాస్, తుమ్మ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బాసబత్తిని రాజేశం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి శ్రీరాం సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులిపాటి భాస్కర్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

వైవిధ్య కార్యక్రమాల సారథి ఆకృతి సుధాకర్

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

నల్లకుంట, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): అత్యున్నత ప్రమాణాలతో వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహించే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకృతి సుధాకర్ అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రశంసించారు. వైవిధ్య కార్యక్రమాల సారథి సంస్థ ఆకృతినే తన పేరుగా మార్చుకున్న వ్యక్తి సుధాకర్ అని కొనియాడారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో సుపథం సంస్థ ఆధ్వర్యంలో ఆకృతి సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విభిన్న రంగాల దిగ్గజ ప్రముఖులను సత్కరించిన ఆకృతి సుధాకర్‌ను నేడు సత్కరించడం వైవిధ్యంగా ఉందన్నారు. ఆకృతి సంస్థ కార్యక్రమాలు మూస పద్ధతిలో కాకుండా కొత్తదనం, హుందాతనం ఉంటాయన్నారు. సన్మాన, అవార్డు గ్రహీతల ఎంపిక నిబద్ధత, విలువల ఆధారంగా చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్తా, ఫిక్కీ సీఎండీ అచ్యుత జగదీష్ చంద్ర, జూబ్లీహిల్స్ వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మోహన్‌కృష్ణ ఆకృతి సుధాకర్‌కు శాలువాకప్పి మెమొంటో బహూకరించి ఘనంగా సత్కరించారు.



సుధాకర్‌ను సత్కరిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, మణిమంజరి

కవాడిగూడ, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): బడుగులకు అక్షరాలు అందించి అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప సంఘసంస్కర్త, భారతదేశ తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం దోమలగూడలో బీసీ భవన్‌లో జనవరి 3వ తేదిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం, బీసీమహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ బి.మణిమంజరి ఆధ్వర్యంలో ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జయంతి బడుగు, బలహీన వర్గాలకు ఒక పండగ అన్నారు. ఈనెల 3వ రవీంద్రబారతిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండాసురేఖ, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రావెంకటేష్ పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం మణిమంజరి మాట్లాడుతూ.. సావిత్రిబాయిపూలే ఆశయ సాదనకు నేటి తరం మహిళలంతా పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో తాటికొండ విక్రమ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, స్వర్ణగౌడ్, తారకేశ్వరి, సమత, రేణుకాదీప్తి, సంధ్యారాణి, దేవిక, విజయలక్ష్మి, వాణి, పద్మశ్రీ, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు ఎంపీ సీట్లు కేటాయించాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు కులస్థులకు రాబోయే ఎంపీ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు అధిక సీట్లు కేటాయించాలని, అదే విధంగా మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరె దశరథం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. ప్రధానకార్యదర్శి మహేందర్, కిషన్ పాల్గొన్నారు.

చిక్కడపల్లిలో కృష్ణబలరామ పల్లకిసేవ

చిక్కడపల్లిలో కృష్ణబలరామ పల్లకిసేవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కృష్ణభక్తులు చిక్కడపల్లి పీపుల్స్ పార్క్ దుర్గా నిలయం నుంచి పల్లకిసేవ ప్రారంభించారు.